# యువత క్రీడల్లో రాణించాలి


**అనంతగిరి, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్స్ ఎంప్లాయీస్ క్రికెట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంప్లాయీస్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోటీలను కోదాడ ఎంపిపి చింతా కవితారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉత్తేజానికి, మానసికోల్లాసానికి దోహదపడతాయని యువత క్రీడల్లో రాణించాలని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది దేశానికి, రాష్ట్రానికి, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఉద్యోగులు క్రీడలు నేర్పించడమే కాకుండా ఆటవిడుపుగా క్రీడలు ఆడడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు క్రీడలు నేర్పించి వారు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని అభిలషిస్తూ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



## నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

# 108లోనే ప్రసవం, తల్లి బిడ్డలు క్షేమం

**దామరచర్ల అక్టోబర్ 08 ప్రభాతవార్త**



అర్ధరాత్రి పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వైద్య సేవలు అందించడంతో అంబులెన్స్‌లోనే మహిళ ప్రసవించిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి దామరచర్ల మండలకేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండలకేంద్రంలోని ఎర్రనాము కాలనీకి చెందిన కళ్యాణి అనే మహిళ పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు అధికమవడంతో పరిస్థితి గమనించిన సిబ్బంది స్వప్న, పైలట్ పరమేష్‌లు మార్గమధ్యలోనే వైద్యసేవలు అందించడంతో ప్రసవం జరిగి తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారు. అనంతరం వారిని స్థానిక ప్రాథమిక వైద్యశాలకు తరలించారు.

# గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ప్రకటన పట్ల హర్షం

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**



తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర సమితి ప్రతినిధులతో హైదరాబాద్ ప్రగతిభవన్‌లో తెలంగాణ రాష్ట్ర మున్సిపాలిటి, ఐటి శాఖ మంత్రి తారక రామారావుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల కేసిఆర్ ప్రకటించిన గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్‌లపై రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల వారికి రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా పర్సంటేజి వేసి న్యాయం చేస్తానని హ్వామి ఇచ్చారు. ఎరుకల ప్రజల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. అనంతరం మంత్రివర్యులు జగదీశ్వర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ తక్కలపల్లి రవీందర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, మాజి ఎమ్మెల్యే బుర్ర సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, కోనేటి నర్సింహ, శ్రీరాం ఆనంద్, కుతాడి రవీందర్, కంప శ్రీశైలంలు ఉన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు: అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

**మునుగోడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం మునుగోడు నియోజకవర్గ ఎన్నికల కోడ్, నామినేషన్‌ల గడువు రావడంతో మద్యం అమ్మకాలు, నగదు రవాణాపై పోలీసులు, పెట్రోలింగ్ టీమ్‌లు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు మొదలుపెట్టారు. నేపథ్యంతో గ్రామాలకు వెళ్లే వాహనాలను పోలీసులు, ఎస్‌వోటీలు, ప్రత్యేక పోలీస్ టీమ్‌లతో ఆయన కలిసి మండలంలోని గూడపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం, నగదు రవాణాపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని అధికారులకు తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎన్నికల వేళ మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశం ఉండడంతో దానికి అడ్డుకట్ట వేయడానికి అధికారులు చర్యలు మొదలు పెట్టాలని, అక్రమ మద్యం సరఫరాకు అడ్డుకట్ట వేయాలన్నారు.

# రాజగోపాల్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం..ర్యాలీ

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



వేల కోట్ల కాంట్రాక్టు వచ్చినందుకే పదవికి రాజీనామా చేసి పార్టీ మారినట్లు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ తన స్వార్థ ప్రయోజనాలకు పార్టీ మారిన రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికే అని ప్రచారం చేసుకోవడం శోచనీయమన్నారు. ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు మల్గం రమేష్, ఉదయ్‌భాస్కర్, సలీం, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, యాదగిరిరెడ్డి, సర్పంచ్ బోగబోయిన రాజుయాదవ్, సాధినేని శ్రీనివాస్‌రావు, చిర్ర మల్లేష్, ఎర్రమళ్ల దినేష్, ఎండి షోయబ్, విష్ణు, చింటు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి, పదవికి రాజీనామా చేసిన తరువాతే పార్టీ మారాలి

**మునుగోడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీలో గెలుపొందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు పార్టీ మారే ముందు కాంగ్రెస్ పార్టీకి, గెలుపొందిన పదవులకు రాజీనామా చేసిన తరువాతనే పార్టీ మారాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మందుల సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ మారిన నేతలకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పేరుతో పొందిన పదవులకు కూడా రాజీనామా చేసి తమ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ నక్క వెంకన్న, బీరెల్లిగూడెం కాంగ్రెస్ నాయకులు దోటి వెంకటేశ్వర్లు, దాసరి గోవర్ధన్, డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో అంతరించిపోతున్న కాంగ్రెస్

**హుజూరాబాద్ ఫలితాలే మునుగోడులో దక్కనున్నాయా**

**చల్లమల్ల కృష్ణారెడ్డిని బరిలోకి దింపితే కనీసం క్యాడర్ అయినా దక్కుతుందేమో**



**మునుగోడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**

కాంగ్రెస్ కనుమరుగు అవుతుంది. ఎందుకు ప్రజాధరణ కోల్పోతుందనే దానిపై శోధించకుండా ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారు తప్ప మునుగోడులో ఎందుకు పడిపోతున్నాం అనే దానిపై ఏ మాత్రం విశ్లేషణ చేయడం లేదు కాంగ్రెస్ అధిష్టానం. మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పూర్తిగా బిజెపిలోకి వలసలుగా వెళ్లారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న మునుగోడు కాంగ్రెస్ పార్టీకి దిక్కులేక బిజెపిలోకి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భారీ చేరికలుగా వలసలుగా వెళ్తున్నారు. అయినా ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి మాత్రం తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిచడంతో మునుగోడులో కాంగ్రెస్ అంతరించిపోవడమే కాకుండా పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉన్నది. అధిష్టానం క్యాడర్‌పై చొరవ తీసుకుని విశ్లేషణ జరిపి కనీసం మునుగోడులో క్యాడర్‌ను దక్కించుకోవాలంటే వెలుగులో ఉన్న చల్లమల్ల కృష్ణారెడ్డి బరిలో దింపితే నిఖార్సయిన కార్యకర్తలైనా కనీసం ధైర్యం కోల్పోకుండా ఉంటారని కార్యకర్తలు ఓ ఆవేదన మొదలైంది. మునుగోడు మండలంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పూర్తిగా బిజెపిలో చేరడంతో కార్యకర్తల్లో నిరుత్సాహం మొదలై వారు కూడా ఇతర పార్టీలోకి వలసలు వెళ్లే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీ నుండి బహిష్కరించాలి

**ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని పార్టీ నుండి బహిష్కరించాలి**

**పార్టీలో ఉంటూ ద్రోహం చేస్తున్న వారికి గుణపాఠం చెప్పాలి**

**లేదంటే తాము మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధం**

**స్రవంతి టిక్కెట్ ఇవ్వాలని సిఫారసు చేసింది కోమటిరెడ్డే**

**మునుగోడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం తలపెడుతున్న భువనగిరి లోక్‌సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డని తక్షణమే పార్టీ నుండి బహిష్కరించాలని మునుగోడు నియోజకవర్గ పరిధిలోని జిల్లా కాంగ్రెస్ నాయకులు పోలగోని సైదులుగౌడ్, ఊకొండి ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాజు, జాల లింగయ్య, గంధం లింగు స్వామి, బోయపల్లి శ్రీను, సోమగాని మహేష్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తమను కలిసిన మీడియాతో వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి పేరు ప్రతిపాదించింది ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయినప్పుడు ప్రచారానికి రాకుండా ఎందుకు దూరంగా ఉంటున్నారో బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. మూడేళ్ల నుండి బిజెపికి టచ్‌లో ఉన్నాను ఉంటూ స్వయంగా ఆయన తమ్ముడు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంగీకరిస్తున్నందున ఇప్పుడు అన్న కూడా పార్టీలో ఉంటూ కోవర్టు చేస్తున్నారన్న అనుమానాలు కాంగ్రెస్ కేడర్‌లో వ్యక్తమవు తున్నాయన్నారు. కుటుంబ స్వార్థం కోసం రాజీనామా చేసింది చాలక నియోజకవర్గ అభివృద్ధికి రాజీనామా చేశామంటూ రాజగోపాల్‌రెడ్డి చెబుతున్న మాటల్లో నిజం లేదని స్వయంగా ఆయన మాటల్లోనే తేలిపోయిందన్నారు. అటువంటి అన్నాదమ్ముళ్లు అవకాశం దొరికితే యావత్ తెలంగాణను అమ్ముకుంటారని వారు దుయ్యబట్టారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు రాక ఆయన రాజీనామా చేయలేదని, కుటుంబానికి సరిపడా నిధులు సమకూర్చుకోవడానికే రాజీనామా చేశారని తేలిపోయిందన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు నమ్మి గెలిపిస్తే ఆ నమ్మకాన్ని మోదీ, అమిత్‌షాలకు అమ్ముకుని నయవంచనకు పాల్పడ్డారని వారు విమర్శించారు. అటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై 24 గంటల వ్యవధిలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుని పార్టీ నుండి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే తామంతా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తామని వారు అల్టిమేటం జారీ చేశారు.

# మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయం : మంత్రి ప్రశాంత్‌రెడ్డి

**చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. డి.నాగారం గ్రామంలో ఆయన ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సమిష్టిగా పార్టీ శ్రేణులు పనిచేసి టిఆర్ఎస్ గెలుపుకు పాటుపడాలన్నారు. అదే విధంగా చౌటుప్పల్‌లోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎల్‌బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం కల్పించి కూసుకుంట్ల గెలుపుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర ఎడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, డి.నాగారం సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి, రామాలయం చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తడక చంద్రకిరణ్, అమర్, చింతల మహిపాల్‌రెడ్డి, బీమిడి రాంరెడ్డి, గంగరాములు తదితరులున్నారు.

# మోటర్ల దొంగలు అరెస్ట్ : రూ.8.57లక్షల సొత్తు స్వాధీనం

**-మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు**

**త్రిపురారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



వ్యవసాయ విద్యుత్ మోటర్ల దొంగతానికి పాల్పడిన ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి రూ.8.57లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మండలకేంద్రంలో వాహనాల తనిఖీల్లో భాగంగా శనివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నిడమనూర్ మండలం జంగాలవారిగూడెంకు చెందిన చిర్రతాల రమేష్, కడమంచి శేఖర్‌లు అనుమానస్పదంగా వ్యవహరించి పారిపోతుండగా వెంబడించిన పోలీసులు వారిని అదుపులోకి తీకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా పాత ఇనుము వ్యాపారం చేసుకునే తాము అదనపు అదాయం కొరకు వ్యవసాయ మోటర్ల దొంగతానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో త్రిపురారం, హాలియా, నిడమనూర్, తిర్మలగిరి(సాగర్), పెద్దవూర, మిర్యాలగూడ రూరల్, మాడ్గులపల్లి మండలాల్లో గత కొంతకాలంగా దొంగతానికి పాల్పడుతున్నారని తెలిపారు. వారి వద్ద నుండి 45 విద్యుత్ మోటర్లతో పాటు 8వేల నగదు, ఒక అటో, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనం కేసును చేధించిన హాలియా సిఐ సురేష్‌కుమార్, ఎస్‌ఐలు గుండు శోభన్‌బాబు, బి.సుధీర్‌కుమార్‌లతో పాటు ఐడి సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఎఎస్‌ఐ సటు రామయ్య, సిబ్బంది రాము, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అడ్డదారిలో అధికారంలోకి బిజెపి : మంత్రి సత్యవతి రాథోడ్

**సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



దేశంలో పలు రాష్ట్రాల్లో అడ్డదారిలో బిజెపి అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన బిజెపి అనేక రాష్ట్రాల్లో అడ్డదారుల్లోనే అధికారంలోకి వచ్చిందన్నారు. సిబిఐ, ఈడి వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను బిజెపి తమ జేబు సంస్థలుగా మార్చుకుందన్నారు. స్వచ్ఛందంగా ఉండల్సిన కేంద్ర సంస్థలను బిజెపి అనుబంధ సంఘాలుగా మార్చుకున్నారని ఆరోపించారు. రానున్న మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి అంబోతు రాజు, మాజీ సర్పంచు ఉదావత్ బిచ్చ నాయక్, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఝాన్సీరాం నాయక్ తదితరులున్నారు. అదే విధంగా ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం నారాయణపురంలో మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, గాదరి కిషోర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేసి పార్టీ బలపర్చిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకు పాటుపడాలన్నారు.

# కోమటిరెడ్డి సమక్షంలో బిజెపిలో భారీ చేరికలు

**చౌటుప్పల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికలల్లో ప్రజలు ఇచ్చే తీర్పు ఫలితంగా టిర్ఎస్ విఆర్ఎస్ అవుతుందని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలో శనివారం తంగడపల్లి, కొయ్యలగూడెం తదితర గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు ఆయన సమక్షంలో బిజెపిలో చేరారు. దసరా పర్వదినం సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్తల దాడిలో గాయపడిన 16వ వార్డుకు చెందిన మైలారం మల్లేశం ఇంటికి వెళ్లి పరమార్శించారు.

# వలస కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రాంతం నుండి బతుకుదెరువు కోసం ముంబైకి వెళ్లిన కార్మికులను ఇటు తెలంగాణలో, అటు ముంబైలోను స్థానికులుగా గుర్తించడం లేదని, తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దళిత సంఘర్షణ సమితి మహారాష్ట్ర ప్రధాన కార్యదర్శిత పొలిమెర దశరథ శనివారం వినతిపత్రం అందజేశారు. బతుకుదెరువు కోసం వలస వెళ్లిన కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు అందించే స్కాలర్‌షిప్, ఫీజురీఎంబర్స్‌మెంట్ పథకాలు అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వలస కార్మికులకు అధికారులు రేషన్ కార్డులను రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వలస కార్మికులకు ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు స్వగ్రామాలకు తీసుకురావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అందు కోసం ఒక అంబులెన్స్ సౌకర్యం కల్పించేలా కృషి చేయాలని కోరారు. ఎల్‌టిటి నుండి కాకినాడ వచ్చే ఎక్స్‌ప్రెస్ రైళ్లు చిట్యాల, రామన్నపేటలో ఆపే విధంగా చేయాలని వినతిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షుడు రుద్రవరం సునీల్, రాష్ట్ర కార్యదర్శిశ రమేష్ మహతి, మాంకాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మిర్యాలగూడను జిల్లా ఏర్పాటు చేయాలని నల్లగొండ జిల్లా ఎంఐఎం జిల్లా కార్యదర్శి ఫరూక్, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్‌లు అన్నారు. శనివారం స్థానిక డిసిఎం యూనియన్ ఆధ్వర్యంలో ప్లేకార్డ్స్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడను తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాగా వెంటనే జిఓ విడుదల చేయాలని, మిర్యాలగూడను జిల్లాగా ఏర్పడితే విద్య, వైద్యం, మెడికల్ కళాశాల, పాలిటెక్నికల్, ఇంజనీరింగ్ కళాశాల వసతులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుకుంట్ల శేఖర్, వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకన్న, పిచ్చిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అరవింద్, సంతోష్, సతీష్‌గౌడ్, బాబు, మోతిలాల్, దశరథ, వెంకటకృష్ణ, సంతోష్, లక్ష్మణ్‌రావు, నరిసింహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండా సిఎం సహాయనిధి

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**కట్టంగూర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమతలేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన ఇరువురికి రూ.3.75లక్షల విలువైన చెక్కులను బాధితులకు అందించారు. కట్టంగూర్ మండలంలోని రామచంద్రాపురంనకు చెందిన నందికొండ అంజయ్యకు రూ.1.25లక్షలు, నకిరేకల్ మండలంలోని ఓగోడుకు చెందిన శీలం పవన్‌కు రూ.2.50లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని, సిఎం సహాయనిధి పేదలకు వెలుగులు నింపుతుందని, ఆపదలో సిఎం సహాయనిధి ఆపద్బాంధవునిగా ఆదుకుంటుందన్నారు. నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ రాచకొండ సునీల్‌గౌడ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పొన్న అంజయ్య, శీలం చందూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక కారణంగా జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వచ్చే నవంబర్ 8వ తేది వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఫిర్యాదిదారులు, ప్రజలు ప్రజావాణి రద్దు విషయాన్ని గమణించాలని కోరారు.

# ఎంపి కోమటిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపి మండల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తెల్జిరు వెంకటేశ్ యాదవ్, ఎండి.ఖాజాలు ఉన్నారు.

# బల్లూరి హరీష్‌కు ఉస్మానియా డాక్టరేట్

**కోదాడ రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



కోదాడ ప్రాంతానికి చెందిన బల్దూరి హరీష్‌కు ఉస్మానియా యూనివర్సిటీ జాగ్రఫీ విభాగంలో డాక్టరేట్‌ను ప్రకటించింది. కాగా శనివారం పట్టణంలో మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎంపిపి వంగవీటి రామారావు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంతానికి చెందిన బల్దూరి హరీష్ ప్రభుత్వ కళాశాలలో చదువుకుని ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించడం అభినందనీయమన్నారు. నేటి రోజుల్లో విద్యదే కీలకపాత్ర అని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి విద్య దోహదపడుతుందన్నారు.

## మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా కన్వీనర్‌గా సుంకరి క్రాంతికుమార్



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 08 ప్రభాతవార్త**
స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్‌గా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామ మాజీ సర ్పంచ్ సుంకరి క్రాంతికుమార్‌ను ఎంపిక చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం హైద్రాబాద్‌లో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సమితి సమావేశంలో ఎంపిక చేసినట్లు క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూమాజీ ప్రజాప్రతినిధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ వారి గౌరవాన్ని కాపాడేలా పాటుపడతానని, తననియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు. క్రాంతికుమార్ ఎంపిక పట్ల పలువురు స్థానికు లు హర్షం వ ్యక్తం చేశారు.

## వీఆర్ఏల రాస్తారోకో



**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 08 ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమం త్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు, పే స్కేల్, వారసత్వ ఉద్యోగాలు, అర్హులకు ప్రమోషన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం 75 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుండి ఎటువంటిహామీ రాకపోవడంతో రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు శనివారం నేరేడుచర్లలో వీఆర్ఏలు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షురాలు పెరుమాళ్ల పిచ ్చమ్మ, వీఆర్ఏలు లక్ష్మి, మణి, రాధ, శోభ, ఝాన్సీ, చంద్రకళ, సైదా, నాగు, అప్పయ్య, ఖాదర్, అంతయ ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని వాహన సేవలు

**మేళ్ళచెరువు అక్టోబర్ 08 ప్రభాతవార్త**
స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామివారి అమ్మవారి వాహన సేవలు, గుడిసేవలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, భజనలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాసవీ షోరూంలో లక్కీ డ్రా



తిరుమలగిరి అక్టోబర్ 08 ప్రభాతవార్త
తిరుమలగిరి మున్సిపాల్టీకేంద్రంలో శ్రీవాసవి షోరూంలో దసరా సందర్భంగా కొనుగోలు చేసిన వినియోగదారులకు శనివారం లక్కీ డ్రా ఎస్ఐ శివకుమార్ తీశారు. లకీ ్క డ్రాలో మున్సిపాల్టీ కేం ద్రానికి చెందిన వేల్పుల సందీప్ రూ.17 వేల విలువగల ఫ్రిజ్ లభించింది. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ వాసవి షోరూంలో యజమాన్య ం వస్త్రాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు బంపర్ డ్రా ప్రకటించడం రోజువారీగా వస్త్రాలు కొనుగోలు చేసిన వారిలో ఒకరికి పట్టు చీరె చొప్పున డ్రాలో ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం యజ మాని గుండా శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి గాయాలు

**తిరుమలగిరి అక్టోబర్ 08 ప్రభాతవార్త**
తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన కారుపోతుల శ్రీనుగౌడ్‌కు శనివారం ఈతచెట్టు పై ను ండి జారిపడటంతో గాయాలయ్యాయి. రోజువారి వృత్తిలో భాగంగా ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కా లు జారి కిందపడ్డాడు. తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు కలిసి చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలియగానే కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు యామగాని ఐలయ్య, గ్రామ అధ్యక్షులు కోల యాదగిరి గీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈత చెట్టుపై నుండి పడిన గీత కార్ి ్మకుని నడుముకు తీవ్రంగా దెబ్బలు తగిలాయని మెరుగైన వైద్యం ప్రభుత్వం అందించాలని గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## బీద కళాకారులకు లయన్స్‌క్లబ్ వారు పారితోషికం

**తిరుమలగిరి అక్టోబర్ 08 ప్రభాతవార్త**



వరల్డ్ పర్సనలైజ్డ్ సర్వీస్ డే సందర్భంగా తిరుమలగిరి మండలంలో వేషధారణ, కళాకారులకు, పేషెంట్లకు లయ న్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలు, బెడ్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామచం ద్రంగౌడ్, ప్రధాన కార ్యదర్శి అయిత శ్రీనివాస్, సురేష్‌కుమార్, సభ్యులు గణేష్, సతీష్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 08 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు క్షేత్రస్థాయి పర్యటన

**భువనగిరి టౌన్, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**



పట్టణంలో 5వ వార్డులో సిసి రోడ్డు పనుల, రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వార్డు సభ్యులు ఆబోతుల కిరణ్‌కుమార్ క్షే త్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను సకాలంలో పూర్తిచేయాలని, అలాగే క్యూరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## జ్ఞానమాల పాదయాత్రను జయప్రదం చేయండి

**భువనగిరి టౌన్, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**
ఉప్పల్ రింగ్‌రోడ్డు నాలెడ్జ్ పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఉప్పల్ రింగ్‌రోడ్డు నుండి ఈసిఐఎల్ చౌరస్తా వరకు జరిగే పాధయాత్రను జయప్రదం చేయాలని అంబేద్కర్ ఫోటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేశ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాదన సమితి జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఉప్పల్ జైబీమ్ అసోసియేషన్ ఆద్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సాదన సమితి జిల్లా నాయకులు బానోతు బాస్కర్ నాయక్, రావుల రాజు, బండారు శివశంకర్, రాచమల్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హాఖి క్రీడాకారులకు ఘన సన్మానం

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**




భువనగిరి పట్టణం నుండి పూణెలో నిర్వహించిన ఖేల్ ఇండియా హాఖి టోర్నమెంట్‌లో భువనగిరి పట్టణం నుండి హాఖి ప్లేయర్స్ పాల్గొని పవర్‌ప్లే అవార్డును సాధించడం పట్ల శనివారం హాఖి కోచ్ ఓవైస్ ఖాద్రితోపాటు హాఖి క్రీడాకారులను తల్లిదండ్రుల కమిటి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఓవైస్ ఖాద్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో హాకి పట్ల ఉత్సహం నెలకొందని కొందరు ప్రొత్సాహకుల సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాతీయ స్థాయిలో ఆడేందుకు క్రీడాకారులు సుముకతతో ఉండడంతో వారిని జాతీయ స్థాయిలో ఆడిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాప్టెన్ శ్రవణ్‌కుమార్, వైస్ క్యాప్టెన్ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**కోదాడ టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
అక్టోబర్ 14న విజయవాడలో జరిగే 24వ సిపిఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జరిగే సిపిఐ 24వ జాతీయ మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. 1961, 1975లో సిపిఐ జాతీయ మహాసభలను నిర్వహించిన ఘనత విజయవాడకు ఉందన్నారు. దేశంలో ప్రధాని మోదీ అధికారం చేపట్టాక ప్రజా, కార్మిక వ్యతిరేక, మతవాద, ఫాసిస్టు, మతోన్మాద శక్తులు పెరిగాయని విమర్శించారు. సిపిఐ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించి పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. జాతీయ మహాసభల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, పోతురాజు సత్యనారాయణ, పైడిమర్రి వెంకటనారాయణ, లతీఫ్, గొట్టిముక్కల కోటి నారాయణ, మాతంగి ప్రసాద్, నాగేశ్వరరావు, కొండా కోటేశ్వరరావు, కంబాల స్వామి, మాతంగి గాంధీ, కాటమరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

**కోదాడ రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



సూర్యాపేట జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపిపి, జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ చింతా కవితారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలో జరిగిన సూర్యాపేట జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఆమె చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, అసోసియేషన్ సభ్యులకు, క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ క్రీడాకారులను ప్రోత్సహించి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని, నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన పదవికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా అల్లం ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శిగా ఫరూఖ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ మహ్మద్ హాఫీజ్‌ఖాన్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కర్తయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహరావు, జిల్లా క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి, పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఎస్ఎస్‌రావు, పంది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 8 వేలు ఆర్ధిక సహాయం



**నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మాతంగి శీనయ్య మృతి చెందడంతో శనివారం రాష్ట్ర ఆదర్శ రైతు సంఘం ఆధ్వర్యంలో రూ. 8 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఆయన మృతి తీరని లోటన్నారు. శీనయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదర్శ రైతు సంఘం అధ్యక్షుడు మారిశెట్టి నర్సింహరావు, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, ధన్వంతరెడ్డి, అప్పిరెడ్డి, కోటయ్య, తిరపయ్య, బస్విరెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డులు ఇచ్చి ఫించన్ల తిరస్కరణ సరైంది కాదు

**నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆసరా ఫించన్లు మంజూరు చేసి గుర్తింపు కార్డులు జారీ చేసి ఫి ంచన్లు ఇవ్వకుండా తిరస్కరించడం సరైంది కాదని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. ఒక నెల ఫించన్ ఇచ్చి రెండవ నెల ఫించన్ కోసం వెళ్లగా తిరస్కరించడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. 2018 సంవత్సరం తరువాత మొదటిసారిగా ఫించన్లు మంజూరైనప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. నూతనంగా మంజూరైన ఫించన్లు గందరగోళానికి దారి తీస్తుందన్నారు. అనర్హులకు ఫించన్లు మంజూరైనట్లు ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో తిరస్కరిస్తున్నట్లు పలువురు లబ్దిదారులు పేర్కొంటున్నారన్నారు. ఒక వైపు మండల పరిషత్ కార్యాలయం, మరో వైపు పోస్టాఫీస్‌ల చుట్టూ లబ్దిదారులు తిరుగుతున్నారన్నారు. ఫించన్ల మంజూరుకు 57 సంవత్సరాలు అర్హత నిర్ణయించడంతో ఎంతో మంది ధరఖాస్తు చేసుకున్నారు. దీంట్లో అనర్హులు ఉన్నారని ఆరోపిస్తూ జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 మందికి పైచిలుకు ఫించన్లను తిరస ్కరించినట్లు పేర్కొన్నారు. విచారణ జరపకుండా ముందుగా ఎందుకు మంజూరు చేశారని సతీష్ ఆవేదన వ్యక ్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుర్తింపు కార్డులు ఇచ్చిన వారందరికీ ఫించన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోటరీ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**
రోటరీక్లబ్ భువనగిరి సెంటర్, ఆశ చారిటబుల్ ట్రస్ట్, ప్రశాంతి మల్టీ స్పెషాటిలీ ఆస్పిటల్ సంయుక్త ఆద్వర్యంలో శనివారం ఉచిత మానసిక, మద్యపాన, చెడు వ్యసనాలకు ఉచిత చికిత్సను ప్రశాంతి మల్టీ స్పెషల్ ఆస్పిటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నెల 2వ శనివారం మరియు 4వ శనివారం ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ ఎడ్ల అనీల్‌కుమార్‌రెడ్డి, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి పక్కీరు కొండల్‌రెడ్డి, కోశాధికారి అనీఫ్ మెమన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టును త్వరితగతిన పూర్తి చేయాలి

**అనాలోచితంగా నిర్మాణం చేపట్టిన అధికారులు**
**ఇబ్బుందులు పడుతున్న పరిసర గ్రామాలు**
**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**





యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజిపురం కల్వర్టు నుండి బీబీనగర్ మండలం రావిపహడ్, రావిపహడ్ తండ, మాదారం, జంపల్లి, రెడ్డినాయక్ తండా తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారిపై గత నెల క్రితం కల్వర్టును తవ్వి పైపులు వేస్తామని తెచ్చి ఇంతవరకు పూర్తి చేయకపోవడం గిరిజన, వివిద రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మహారాజ్ డిమాండ్ చేశారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా వర్షాకాలంలో ఈ నిర్మాణాలు ప్రారంబించడం వల్ల నిర్మాణం పనులలో జాప్యత ఏర్పడడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వర్షాలకు కల్వర్టుపై నీరు ప్రవహించినప్పటికీ ప్రయాణికుల రాకపోకలు సాగేవని, ఇప్పుడు కల్వర్టుపై పెద్ద, పెద్ద గుంతలు తీయడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఆదునిక టెక్నాలజీ ద్వారా త్వరతగతిన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలకు ఈ దారి మూసుకుపోవడం వల్ల సుమారు 10 కిలోమీటర్లు అదనంగా ప్రయాణం చేయాల్సి వస ్తుందని తెలిపారు. రైతులు తమ పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## వీర శివాజి యూత్ ఆద్వర్యంలో దుర్గామాత నిమజ్జనం

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**



భువనగిరి పట్టణంలోని మీనానగర్‌లో వీర శివాజి యూత్ ఆద్వర ్యంలో నిర్వహించిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను పూర్తి చేసుకుని నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర శివాజి యూత్ అద్యక్షులు సుదగాని రాజు ఆద్వర్యంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించగా పుర వీదుల గుండా, అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు పెద్దఎత్తున ఎదురుకోలు పలికి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఈరపాక నర్సింహ, కైరంకొండ వెంకటేశ్, రొటీరియన్ డాక్టర్ ఎంపాల బుచ్చిరెడ్డి, బండారు బాల్‌రాజ్, ఎల్లేటి శివారెడ్డి, చింత రవి, పెండెం వెంకటేశ్, తంగళ్లపల్లి లక్ష్మాచారి, రంగా రంజిత్, తంగళ్లపల్లి మోహన్, కరిపె సురేష్, పోత్నక్ సన్ని, మాదాసు రుత్విక్, కుసుమ సాయితేజ, గార్లపాటి లక్ష్మణ్, దేశెట్టి సాయిచరణ్, సుదగాని హరీష్, సాయి, సోను తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణ పాస్టర్స్ కమిటి ఎన్నిక

**భువనగిరి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**
భువనగిరి పట్టణ మహానయిము చర్చి అర్బన్‌కాలనీలో పట్టణ పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-24 సంవత్సరానికి గాను పట్టణ పాస్టర్స్ ఫెల్లోషిప్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కస్పరాజు, కార్యదర్శిగా జూలియస్ సీజర్, సహాయ కార్యదర్శిగా అరవిందరావు, కోశాధికారిగా ప్రేమ్‌కుమార్, ఇసి మెంబర్ 1 దన్‌రాజ్, 2 ప్రకాష్‌పాల్, సలహాదారులుగా ఎస్.సుదర్శనం బిషప్, డి.జాన్సన్, ఎం.జులియస్‌లను ఎన్నుకున్నారు.

## 76వ రోజుకు చేరిన విఆర్ఎల సమ్మె

**నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎలు చేపట్టిన సమ్మె శనివారం 76వ రోజుకు చేరింది. సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేపట్టి మూడు నెలలు కావస్తున్నా ప్రభుత్వం స ్పందించకపోవడం శోచనీయమని విఆర్ఎలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పే స్కేల్ అమలు చేయకుండా పదోన్నతులు కల్పించకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ పలువురు నాయకులు వారి సమ్మెకు సంఘీభావాన్ని తెలిపారు. వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విఆర్ఎల ఆందోళనకు తమ పార్టీ మద్దతు, సహకారం ఉంటుందన్నారు.

## తెగుళ్ల నివారణకు సూచనలివ్వాలి

**నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
అధిక వర్షాల కారణంగా వాతావరణంలో మార్పు ఫలితంగా వరి పైర్లకు తెగుళ్లు సోకుతున్నందున వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు తగిన సూచనలివ్వాలని జిల్లా ఆదర్శ రైతు సంఘం అధ్యక్షుడు మారిశెట్టి నర్సింహరావు కోరారు. దోమపోటు, తాటాకు తెగులుతో పాటు ఆకు ముడుత తెగుళ్లు వరి పైర్లకు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. తెగుళ్ల నివారణకు పలు రకాల మందులను పిచికారీ చేస్తుండడంతో రైతులపై పెట్టుబడి భారం పెరుగుతుందన్నారు. వరి పైర్లన్నీ పొట్ట దశ దాటి కోతకు వస్తున్న నేపథ్యంలో తెగుళ్లను నివారించకపోతే పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోనున్నందున వ్యవసాయశాఖ అధికారులు స్పందించాలని నర్సింహరావు కోరారు. జిల్లా వ్యాప్తంగా వరి పైర్లకు పలు రకాల తెగుళ్లు సోకాయన్నారు. అధికారులు క్షేత్ర పర్యటనను నిర్వహించి రైతు సదస్సులను ఏర్పాటు చేసి తెగుళ్ల నివారణకు సూచనలివ్వాలని కోరారు.

## త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం

**నడిగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పురిటి నొప్పులతో వచ్చిన మండలంలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన పచ్చిగోళ్ల విజయభవాని మొదటి కాన్పులో సాధారణ ప్రసవం ద్వారా పండంటి బిడ్డకు జన్మనిచ్చినట్లు వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. శుక్రవారం రాత్రి పురిటినొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా సిబ్బంది అందుబాటులో ఉండి శనివారం వేకువజామున సాధారణ ప్రసవం జరిగేందుకు కృషి చేశారన్నారు. అనంతరం కెసిఆర్ కిట్‌ను అందజేశారు. గర్భిణీలు ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే సాధారణ ప్రసవం సులభమవుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కర్యాక్రమంలో వైద్య సిబ్బంది రత్నమేరి, గీత, రమాదేవి, కిరణ్, మంగ, మహేశ్వరి, సువర్ణ, శుక్లావతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**మునగాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాధ వృద్ధాశ్రమంలో నడిగూడెం మండల పరిధిలోని చెన్నకేశవాపురం గ్రామానికి చెందిన రామచంద్రాపురం సింగిల్‌విండో చైర్మన్ గోసుల రాజేష్ వినోద దంపతుల కుమారుడు నంద కిషోర్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జర్లపూడి విజయ్‌కుమార్, నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, నీలమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమ్మత్తులకై చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలి

**మునగాల, అక్టోబర్ 8 ప్రభాతవార్త** మండల పరిధిలోని గణపవరం వాగు బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ నేడు వాగు బ్రిడ్జిపై నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మునగాల మండల కేంద్రం నుండి కొక్కిరేణి మీదుగా గరిడేపల్లి మండలం కీతవారిగూడెంకు వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డు కనీస మరమ్మత్తులు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గణపవరం దగ్గర గల వాగు పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు 18 కిలోమీటర్ల ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి చెందారన్నారు. అనేక మంది గాయాలపాలయ్యారన్నారు. రోడ్డు వరదలకు కొట్టుకుపోయినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని, ఆర్‌అండ్‌బి అధికారులు మరమ్మత్తులకు నిధులు మంజూరైనట్లు చెబుతున్నప్పటికీ కనీసం పనులు ప్రారంభించలేదన్నారు. ప్రభుత ్వ యంత్రాంగం ఇప్పటికైనా జోక్యం చేసుకుని మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.


## రాజగోపాల్‌రెడ్డిని ఎన్నికలకు అనర్హుడిగా గుర్తించాలని నిరసన



**మునుగోడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఐదేళ్ల పదవికి రాజీనామా చేసి బిజెపికి అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడులో పోటీకి అనర్హుడిగా ఎన్నికల అధికారులు గుర్తించాలని శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో రాజగోపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ గెలిచిన మూడు నెలలకే బిజెపికి అమ్ముడుపోయానని ఓ టివి ఛానెల్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూనే ప్రత ్యక్ష సాక్ష్యమన్నారు. దీనిని ఎన్నికల అధికారులు గమనించి ఉప ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తను అమ్ముడుపోయినదే కాకుండా ప్రజాప్రతినిధులు, నాయకులను కొనుగోలు చేస్తున్న రాజగోపాల్‌రెడ్డికి టిఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏరుకొండ శ్రీను ప్రజాపతి, పట్టణ అధ్యక్షుడు రావిరాల కుమారస్వామి, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ జానయ్య యాదవ్, సూర్యాపేట జడ్పీటీసి జీడి భిక్షం, ఎంపిటిసిలు ఈద నిర్మల శరత్‌బాబు, వనం యాదయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ బండారి వెంకన్న, ఏరుకొండ నాగరాజు, జీడిమడ్ల జలంధర్, పెరుమాళ్ల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత వాడలను విస్మరిస్తే గుణపాఠాలు తప్పవు

**మునుగోడు, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



ఏళ్ల తరబడి నుండి దళితులను ఓట్ల కోసం వాడుకుంటున్నారే తప్ప వారి సమస్యల పరిష్కారం చేయడంలో పూర్తిగా విస ్మరిస్తున్నారని, దళితులను విస్మరిస్తే గుణపాఠాలు తప్పవని తెలంగాణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మానాల రాజేశ్వర్‌రావు మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దళితవాడలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం వేలాది కోట్లు కేటాయిస్తున్నామని ప్రచారానికి తప్ప ఆచరణలో అమలు జరగడం లేదని మండిపడ్డారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకుసాల సంపత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సెవేళ్ల లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతగళ్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి శ్రీనివాస్, ఏర్పుల వేణు, గాధ విఘ్నేష్, చిలుముల వెంకటేష్, పందుల మధు, రవితేజ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు టిఆర్ఎస్ విస్తృత ప్రచారం

**చండూరు రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా శనివారం మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తరపున గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దులు, వికలాంగులు, వితంతువులకు ఫించన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వరా ్గల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బొబ్బల శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల బతుకులు మారాలంటే ప్రభుత్వ విదానాలు మారాలి

**భువనగిరి టౌన్, అక్టోబర్ 08 ప్రభాతవార్త :** కార్మికుల బతుకులు మారాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు మారాలని సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభ బందెల బిక్షం, ఎం.శ్రీను, యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల కట్టుబాట్లు మార్చడానికి ప్రయత్నం చేస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికి చూస్తుందని, రాజ్యాంగంలో రాసుకున్న హక్కుల కోసం కార్మికులు



పోరాటం చేసే హక్కు కూడా లేకుండా చేస్తుందని, హిందూ బంధువులం అనే పేరుతో మతాల మద్యన, కులాల మద్యన తగాద పెడుతుందని, ఏళ్ల తరబడిగా గ్రామాలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు కమిటి, కారోబార్, ఎలక్ట్రీషియన్, వాటర్ మన్ కుల,మతాలు తేడా లేకుండా గ్రామాలలో కాల్వలు మోరీలు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం కాపాడుతున్నారు. ప్రభుత్వాలు చిత్తశుద్దితో ధరలు పెంచినట్లు కార్మికులకు వేతనాలు కూడా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు బాస్కర్, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్ష,కార్యదర్శులు గణపతిరెడ్డి, చాగంటి వెంకటేశం, సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, ఉపాధ్యక్షులు పొట్ట యాదమ్మ, సిద్దెంకి యాదగిరి, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూర్, అక్టోబర్ 08 ప్రభాతవార్త :** మోత్కూర్ మున్సిపాలిటి కేంద్రంలో రిక్షా కార్మికుడు బొమ్మగాని నర్సింహ అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో మరణించాడు. శనివారం ఆరాద్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్దిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు జనగాం నర్సింహ, బుర్ర శ్రీనివాస్, పాపత్రి సైమన్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో 200 మంది చేరిక

**మోటకొండూర్, అక్టోబర్ 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెరాల గ్రామానికి చెందిన వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు 200 మంది యాదగిరిగుట్ట ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి నివాసంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలో లోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఇల్లందుల మల్లేశ్, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, నల్లగొండ, రంగారెడ్డి మధర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, సింగిరెడ్డి నర్సిరెడ్డి, పైళ్ళ సత్యనారాయణరెడ్డి, పైళ్ల పాండు రంగారెడ్డి, మల్లేశ్ మిత్ర, సిరబోయిన నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధం పోరాటం నవతరానికి ఆదర్శం

**వలిగొండ, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**



పేద ప్రజల అభ్యున్నతి కోసం గోకారం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం ఎర్రజెండా పక్షాన జగన్నాదం పోరాటాలు నిర్వహించాడని, అతని పోరాటం నవతరానికి ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం సిపిఎం మండల కమిటి ఆద్వర్యంలో మండల కేంద్రంలో చెర్క జగన్నాదం 25వ వర్దంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాదం చిన్నతనం నుండే గ్రామంలో జరుగుతున్న దోపిడికి, అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి ప్రజల కష్టాలను తీర్చారన్నారు. గ్రామంలో పార్టీ అభివృద్దిని చూడలేక భూస్వామ్య శక్తులు కుట్ర పన్ని నక్సలేట్లచే కాల్చి చంపారన్నారు. ఈ కార్యక్రమంలో గోకారం సర్పంచ్ తుర్కపల్లి మాధవి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కలెకూరి రాంచందర్, కవిడె సురేష్, దుబ్బ లింగం, గర్దాస్ నర్సింహ, పాండు, దానబోయిన యాదగిరి, వేముల లక్ష్మయ్య, గోపాల్, మల్లేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక చేయుత

**వలిగొండ, అక్టోబర్ 08 ప్రభాతవార్త :**




మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ అంజయ్య అనారోగ్యానికి గురికాగ మత్స్యగిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి పరామర్శించి రూ.5000 ఆర్దిక సహాయం అందజేశారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామ స్వామీ రామనంద తీర్థ గ్రామీణ సంస్థలో మేదా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిరుద్యోగ యువతి యువకులకు సాంకేతిక శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ఇంచార్జ డైరెక్టర్ సాయిలక్ష్మి తెలిపారు. కంప్యూటర్ హార్డ్‌వేర్, సెల్‌ఫోన్ రిపేయిరింగ్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సిసిటీవి టెక్నిషియన్ కోర్సులకు ఇంటర్‌మీడియట్ అర్హత కలిగినవారు అర్హత వర్జినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, రెండు పాస్ ఫోటోలు, ఆదార్ కార్డు, ఆదాయ దృవీకరణ పత్రంలో ఈ నెల 10న సంస్థలో 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకాలన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కష్టపడి పని చేయాలి

**మద్దిరాల, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధిలో కష్టపడి పని చేసిన ప్రతి అధికారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి సాంబి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేషనల్ పంచాయతీ అవార్డులను ఉద్దేశించి పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేష్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మద్దిరాల, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చందుపట్ల గ్రామపంచాయతీకి పారిశుద్ధ కార్మికుడు యాటకారి మల్లయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా ఇట్టి విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా ఎమ్మెల్యే ఆదేశానుసారం శనివారం జిల్లా రైతుబంధు కో ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జం శ్రీరామ్ రెడ్డి, జిల్లా నాయకులు కన్నా వీరన్న గౌడ్, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి నాగలింగం, మల్లయ్య ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 08 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసిం హ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

**తిరుమలగిరి అక్టోబర్ 08 ప్రభాతవార్త** తిరుమలగిరి మున్సిపాల్టీకేం ద్రంలోని తెలంగాణ చౌరస్తా ఎక్స్ రోడ్డు వద్ద దేవి శరన్నవరాత్రుల ఉత్స వాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాతకు నవరాత్రులు పూజలు చేసి వివిధ రూపాలలో దుర్గామాతను అలంకరించిన ప్రజలకు దర్శనం ఇచ్చిన అమ్మవారు శనివారం అంగరంగ వైభవంగా ఊరేగింపుగా శోభాయాత్ర ప్రారంభించి పాత ఊరు వద్ద చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు వై.నరేష్, వీర ప్రసాద్, అశోక్‌రెడ్డి, సోమేష్, రాజు, వీరేశ్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన క్రియతో మనలోని శక్తిని పెంచుకోవచ్చు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 08 ప్రభాతవార్త**



ప్రాణాయామం, ధ్యానం, సుదర్శన క్రియలతో మనలోని శక్తిని పెంచుకోవచ్చు. శ్వాసకు సంబంధించిన కొత్త విధానాల ద్వారా మనలోని ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని ప్రొఫెసర్ బాలకృష్ణ గురూజి పేర్కొన్నారు.ప మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో లాంగ్ సుదర్శన క్రియ, యోగా, మెడిటేషన్ కార్యక్రమాన్ని జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడుతో కలిసి ఆయన శనివారం ప్రారంభించి జ్ఞాన పద్దతులను వివరించడమే కాకుండా హాజరై వారితో సాధన చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదర్శన క్రియతో మనలోని ఒత్తిడిని జయించవచ్చని, ధ్యానం, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి నోములు, పాకాల సత్యనారాయణ, పల్లపు రాములు, పల్లపు వెంకటేష్, పాకాల రాజు, బైరు వెంకన్న, వావిలాల మహేష్, పల్లపు వెంకన్న, వేముల గణేష్, శివ, రాకేష్, సాయి, వరికుప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు

**మునుగోడు, అక్టోబర్ 08 ప్రభాతవార్త**



మునుగోడు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బిజెపి అభ్యర్థి, తాజా మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇప్పర్తి మాజీ సర్పంచ్ బూడిద లింగయ్యయాదవ్, జాల వెంకన్న యాదవ్, తాటికొండ సంతోష సైదులు, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ ఎంపిటిసి రాణి రాము, సునీల్ సులేమాన్‌తో పాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పార్టీల ముఖ్య నాయకులకు బిజెపిలో చేరినారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర మ్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, సిహెచ్. వెంకన్న, నమోదు రత్నాచారి, జె. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగాల శ్రీకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలేరు టౌన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో నార్ముల్ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యర్యంలో స్థానిక పాల కేంద్రం ఆవరణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి, యాదగిరిగుట్ట పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామి రెడ్డి ఆలేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వేకై డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి

**కట్టంగూర్, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని మునుకుంట్లకు చెందిన ఆ గ్రామ సర్పంచి గడుసు అనితా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల డిప్యూటీ తహశీల్దార్ సుకన్యకు మునుకుంట్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 725 ఏ 14.20 గుంటల యేనే భూమిని సర్వే చేయించి హద్దురాలు నిర్ణయించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గడుసు సుధీర్‌రెడ్డి, బిజెపి మండలపార్టీ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు పసుల సైదులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు మారం ప్రభాకర్‌రెడ్డి,నిమ్మనగోటి కిరణ, కడారి భద్రయ్య, నిమ్మన గోటి.వెంకటయ్య, రాజు, నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా జైవీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 8ః**



మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీరెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన శనివారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జైవీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ అఫీసర్ పాత ఐటీఐ కాలేజీ నుంచి కార్యకర్తల మధ్యన భారీ ర్యాలీగా హాలియా ప్రధాన సెంటర్‌కు చేరుకొని యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో క్రేన్ సహాయంతో ఏర్పాటు చేసిన గజమాలను వేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కాకునూరి నారాయణగౌడ్, శివమారయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, అంకతి సత్యం, కృష్ణానాయక్, జెడ్‌పీటీసీ రామేశ్వరీ, మట్టారెడ్డి, మాలే అరుణసత్యనారాయణరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, వల్లబారెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పాండునాయక్, మజార్, నెర్మటి వెంకట్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, మజర్, కుందూరు రాజేందర్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షురాలు రంగమ్మ, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐసీ, ఐఎన్‌టీయుసీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చిత్రలేఖనంలో గెలుపొందిన విద్యార్థులకు

**–మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్ బిఎల్ఆర్ ఘన సన్మానం**

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**



గుజరాత్‌లో జరిగిన జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలో పట్టణానికి చెందిన నాగనందిని, అధిత్యరాం, తేజస్వినిలు బంగారు పతకాలు, రాజేష్, హాసిని, పి.అధ్య, శివానిలు వెండిపతకాలు గెలుసుకున్నారు. బి.జగన్, పి.నందు, బి.వయూన్, పి.శివ, జి.నిహాన్, పి.అర్య, హర్షిత్‌గౌడ్, కె.తేజశ్రీ జి.మాన్వి వ్రత, శ్రీదిత్యైలు మెరిట్ అవార్డు సర్టిఫికెట్లు గెలుచుకున్నారు. శనివారం విజేతలను మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లావూరి రవినాయక్, అనిత, డ్రాయింగ్ టీచర్ విజయ్‌కుమార్, న్యాయవాది వెంకట్‌యాదవ్, ఎంపిటిసిలఫ్లోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**– జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామారావు**

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**




ఈనెల 19 నుండి 23 వరకు మిర్యాలగూడలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు బ్యాడ్మింట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామారావు తెలిపారు. శనివారం స్థానిక హౌజింగ్‌బోర్డులో క్లియో స్పోర్ట్స్ అరేనా ప్రాంగణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అండర్-13 బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల క్రీడాకారులను అహ్వానిస్తున్నామని, ప్రతి జిల్లా నుండి టీమ్‌కి నలుగురి చొప్పున బాలబాలికలను వేర్వేరుగా ఎంపిక చేస్తామన్నారు.ఫైనల్ విజేతలు నేషనల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని, ఈ పోటీల ద్వారా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల గుర్తింపుకు మిర్యాలగూడ వేదిక కావాలన్నారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపిచంద్ చేతుల మీదుగా పోటీల ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రంగన్న, కోశాధికారి రంగా శ్రీధర్, కోచ్ రామకృష్ణ, క్లియో స్పోర్ట్స్ ప్రతినిధులు ఏచూరి హర్ష, నేతి రాహుల్, పిడి వెంకటేశ్వర్లుయాదవ్, డాక్టర్ అంజయ్య, మిల్లర్స లక్ష్మీకాంతం, సీనియర్ క్రీడాకారులు , మెంబర్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలపై పెండింగ్ చలానాలు చెల్లించండి

**తుంగతుర్తి, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**




వాహనాలపై గతంలో ఉన్న పెండింగ్ చానాలు చెల్లించాలని కోరుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై డేనియల్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసుల భాగంగా వాహనదారులకు గులాబీ పూలు అందించి వాహనాలపై ఉన్న పెండింగ్ చాలానాలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు పెండింగ్ చలానాల చెల్లింపు వాటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వాహనాలు తనిఖీ చేస్తూ వాహనాల రోడ్డు నిబంధనల పై వాహనదారులకు అవగాహన కల్పించడం వాహనాలపై పెండింగ్లో ఉన్న చలానాలను సత్వరం చెల్లించేలా వారిలో అవగాహన కల్పించడం స్నేహపూర్వక పోలింగ్ విధానంతో వారికి గులాబీలు ఇచ్చి అభినందనలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఇట్టి స్పెషల్ డ్రైవ్ పై వాహనదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసుకి అభినందనలు తెలిపినారు.

# ఎడమ కాల్వపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడా...?

**దొసపహాడ్ వద్ద దెబ్బతిన్న సాగర్ ఎడమ కాల్వ**

**రైతులను కలవరానికి గురి చేస్తున్న సాగర్ కాలువ పరిస్థితి**

**పెన్ పహాడ్ అక్టోబర్ 08 ప్రభాత వార్త:** మండల పరిధిలోని దొస పహాడ్ గ్రామం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ లిఫ్టు తూము మేజర్ సమీపంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడి కాల్వ కట్ట దెబ్బతిని రోజురోజుకు కుంగిపోయి చాలాచోట్ల ఇదే తీరుగా మారింది. కాలువ కట్ట కుంగి పోయి కనిపిస్తుండటం ఇటీవల నడిగూడెం మండలం ముప్పారం వద్ద కాల్వ కట్ట తెగిపోయి తీవ్ర పంట నష్టం జరిగడంతో పాటు సుమారు 15 రోజులు కట్ట మరమ్మత్తులతో నీటిని నిలిపి వేయగా పంటలు ఎడిపోయే దశకు చేరుకున్నాయి. ఇలాంటి సంఘటనలు చూస్తున్న రైతాంగం కలవరానికి గురౌతున్నారు. సాగర్ ఎడమ కాలువ 180 కిలో మీటర్ల మేర విస్తరించి ఉండగా కాల్వ కింద సుమారు 6.50 లక్షల ఎకరాలు సాగవుతోంది ఎంతో ప్రాముఖ్యం గల ఈ కాలువ పర్యవేక్షణకు సిబ్బంది కొరత వేధిస్తోంది. 15



ఏళ్లుగా సిబ్బంది నియామకం చేపట్టక ఉన్న సిబ్బందిలో ఒకరి తర్వాత ఒకరు పదవీ విరమణ పొందగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా తయారైందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఎడమ కాలువ అనుకోని ఉన్న పొట్టేళ్ల సల్మా నుంచి ముసి వరకు నలుగురు జేఈలు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే కొనసాగుతున్నారు. ముసి సెక్షన్లో ఇద్దరు చొప్పున 14మంది వర్క్ ఇన్స్పెక్టర్లు ఉండాల్సి ఉండగా పదిమందే ఉండడం ప్రతి సెక్షన్కు నలుగురు చొప్పున ఇరవై ఎనిమిది మంది లస్కర్ ఉండాల్సి ఉండగా 16 మంది మాత్రమే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు 61 ఏళ్లకు పదవీకాలం పెంపుదల చేయకుంటే ఇప్పటికే సగం మంది లస్కర్లు ఉద్యోగ విరమణ చేసే వారిని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ అధికారి తెలిపారు. లక్షలాదిమంది రైతులకు ఆశా దీపమైనా సాగర్ ఎడమ కాలువ పై నిర్లక్ష్యం చేయకుండా సిబ్బంది నియామకం చేపట్టి తగిన మరమ్మతులను నాణ్యతతో చేపట్టాలని ప్రభుత్వాన్ని పలువురు రైతులు కోరుకుంటున్నారు.

# గుంతలమయం అయిన దేవరకొండ పట్టణం



**పలు వార్డుల్లో అస్తవ్యస్తంగా రోడ్ల దుస్థితి**

**దేవరకొండ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో పలు వార్డుల్లో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది, దీంతో ఆ రోడ్లపై వాహన చోదకులు, పాదాచారులు నడవాలంటే రోడ్లు గుంతలతో నరకప్రాయంగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు, రోడ్లు గుంతలు, బురద మాయంగా మారిపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు, మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం గుంతలు తవ్వడంతో రోడ్లు అద్వానంగా మారాయి, దీంతో నీరు గుంతలలో నిండిపోయి బురదమయమైంది, రోడ్లపై ప్రతిరోజు ప్రజలు నడవాలంటే భయపడుతున్నారు, ముఖ్యంగా వయోవృద్ధులైన పెద్దలు, విద్యార్థులు గుంతలమయంతో ఉన్న రోడ్లపై నడవలేక ఇబ్బందులు పడుతున్నారు, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరమ్మతులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు, గుంతలలో నీరు నిల్వ ఉండడంతో మురుగునీరుగా మారి దోమల వ్యాప్తి చెందుతున్నాయని ప్రజల అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి, ముఖ్యంగా అధ్వానంగా డ్రైనేజీలు ఉండడంతో ప్రజల నివాసాల నుంచి వ్యర్థ జలాలు రోడ్లమీద ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నాయి, దీంతో దోమలకు ఆవాసాలుగా మారాయి, ప్రజలు పనుల నిమిత్తం బయటకు వెళ్లాలంటే రోడ్లన్నీ గుంతలమయంగా మారడంతో వాహన చోదకులకు, పాదాచారులకు తీవ్ర ఆ సౌకర్యంగా కలుగుతుంది, భారీ వర్షాల కారణంగా మురుగునీరు ఇళ్లల్లోకి ప్రవహించడమే కాకుండా పెద్దపెద్ద గుంతలలో నీరు నిల్వ ఉండడంతో ప్రజలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అత్యధికంగా దోమల వ్యాప్తి కూడా చెందడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు, పలుచోట్ల వర్షపునీరు బయటికి వెళ్లే మార్గం లేక నిలిచిపోతుంది, కొన్నిచోట్ల మురికి కాలువలు నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పట్టణ ప్రజలు ఇంటి నుండి బయటికి వెళ్లాలంటే అష్ట కష్టాలు పడుతున్నారు, కాళ్ళు బయట పెట్టాలంటే రోడ్లను చూసి భయపడే పరిస్థితి పట్టణంలో నెలకొంది, పాదాచారులు నడవడానికి పట్టణంలో సరైన ఫుట్ పాత్ లు లేకపోవడంతో ప్రజలు రోడ్డుపై నడిచి ప్రమాదాల బారిన పడే పరిస్థితి జరుగుతుంది, రోడ్ల దుస్థితి ఇంత దారుణంగా ఉన్నా ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,

## ఖర్గేను కలిసిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



ఏఐసీసీ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న మల్లికార్జున్ ఖర్గే ఓటును అభ్యర్థించటానికి శనివారం హైదరాబాదులోని గాంధీభవన్ విచ్చేసిన సందర్భంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఖర్గే కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, ఆయన వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొర్ర రామ్ సింగ్ నాయక్ ఉన్నారు,

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్

**ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు, శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎర్ర రామస్వామి ఇటీవల మృతి చెందాడు, రామస్వామి టిఆర్ఎస్ ప్రమాద బీమా లో సభ్యత్వం పొందడంతో బీమా పథకం కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే మృతుని భార్య ఎర్ర వెంకటమ్మకు అందజేసి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు మునికుంట్ల వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కడారి తిరుపతయ్య, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్ పటేల్, ఎర్ర యాదగిరి, ఎర్ర విజయ్ కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు,

## చెరువు నిండటంతో సంతోషంలో మత్స్య కార్మికులు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న పెద్దచెరువులోకి ఇటీవల కురిసిన వర్షాలకు పిలాయిపల్లి కాల్వ ద్వారా నీళ్లు భారీగా చేరడంతో కొన్నేళ్ల తర్వాత ఈ చెరువు జలకళ సంతరించుకుని అలుగు పారడంతో గ్రామంలోని మత్స్యకార్మిక కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈచెరువుపై ఆధారపడి సుమారు వంద పైచిలుకు మత్స్య కార్మిక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బుంగపట్ల తిమ్మయ్య తెలిపారు. 2005లో భారీ వర్షాలతో చెరువు నిండి అలుగు పారిందని, నేడు ఇటీవల కురిసిన వర్షాలకు పిలాయిపల్లి కాల్వ ద్వారా నీరు చేరడంతో చెరువు పూర్తిగా నిండి అలుగు పారిందని పేర్కొన్నారు. చెరువు మీద ఆధారపడిన మత్స్య కార్మికులు చేపలు పెంచుకొని, జీవనోపాధి కలుగుతున్నందున మత్స్య కార్మికులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఈ చెరువు నిండటానికి సహకరించిన ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు గ్రామ మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువు అలుగుతో.. రైతన్నలు హర్షం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 08, ప్రభాతవార్త :**

ఇటీవల కురుస్తున్న వర్షాలకు పిలాయిపల్లి కాల్వ ద్వారా వచ్చిన నీటితో మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయరహదారి పక్కన ఉన్న పెద్దచెరువు నిండి శనివారం అలుగు పోస్తుండటంతో జలకళ సంతరించుకుంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు, మత్స్యకారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సంతోషంతో అలుగు వద్ద గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టి, పసుపు చల్లి, పూలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదిహేను సంవత్సరాల తర్వాత మళ్ళీ ఈ చెరువు అలుగు పోస్తుండటంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపర్తి, ఉరుమడ్ల గ్రామాల సర్పంచులు మర్రి జలెందర్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు ముద్దసాని నీతావెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి గౌడ్, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య నాయకులు నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, రాచమల్ల జానయ్య, గంట్ల పుల్లారెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటుంది

**పెన్‌పహాడ్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు శ్రీ గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాను సారం శనివారం పెన్ పహాడ్ మండలం లోని తంగెళ్ల గూడెం గ్రామానికి చెందిన తెరాస సోషల్ మీడియా మరియు తెరాస గ్రామ యూత్ అధ్యక్షులు కాకునూరి నాగ´రాజు గౌడ్ తండ్రి క్రీ శే కాకునూరి మ ల్సూర్ గౌడ్ గారి పెద్దకర్మ కు విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచిన చీదేళ్ళ పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, తంగేళ్ళ గూడం గ్రామ పంచాయతీ సర్పంచ్ బాధే ఈశ్వరమ్మ ధర్మయ్య,తెరాస పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి. కార్యక్రమం లో పరామర్శించిన తెరాస పెన్ పహాడ్ మండల రైతు విభాగం అధ్యక్షులు గుర్రం అమృత రెడ్డి, తంగెళ్ల గూడెం, చీదేళ్ల గ్రామాల ఉప సర్పంచ్ లు దేశగాని శ్రీనివాస్ గౌడ్, బిజిగ గోపయ్య, చీదేళ్ళ తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు గౌడ్, తెరాస మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు కీర్తి ఎలమంచయ్య గౌడ్, దేవాలయం చైర్మన్ గొట్టిపర్తి గోపయ్య,కాకునూరి దస్తగిరి,కారింగుల శ్రీను,పొట్లపల్లి గోపాల్ రావు,బుడ్డు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించినారు.

## అనంతారంలో ఉచిత వైద్య శిబిరం

**పెన్‌పహాడ్, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం నేచురల్ లైఫ్ హెల్త్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనియమని అన్నారు. ఇసంద వైద్యులు గ్రామ ప్రజలకు పక్షవాతము,కీళ్ల నొప్పులు,గ్యాస్ ట్రబుల్, షుగర్ పరీక్షలు, బీపీ, వివిధ రకాలైన వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్, వార్డుసభ్యులు నీలకంఠం జానకి రాములు, లింగయ్య, ఖాదర్, డాక్టర్ సంపత్ కుమార్, అసిస్టెంట్ రజిత, సునుక్ష, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందం లేని లోటు తీరని లోటు

**పెన్ పహాడ్ అక్టోబర్ 08 ప్రభాతవార్త:**



అన్నారం బ్రిడ్జ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పొడపంగి చిన్న ఆనందం మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటని ఎంపీపీ నేమ్మాది బిక్షం అన్నారు గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఆనందం జ్ఞాపాకర్ధ0 సందర్భంగా శనివారం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దింగరి యుగేందర్, సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకి రామ్ రెడ్డి, గ్రామ సర్పంచులు రమణ దేవయ్య, కోటమ్మసత్యనారాయణ,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఓగ్గు సోమన్న, నాయకులు కొండ జానకి రాములు, మీసాల లచ్చయ్య ఎగ్గడి మురళి, మామిడి నాగయ్య,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాలలింగయ్య,ముదిగొండ వీరస్వామి, ఎగ్గడి రంగయ్య వార్డ్ సభ్యులు మీసాల యాకోబు, మేకలఅంతయ్య, రాంబాబు గౌతమ్,పృద్వి, గోపి,విజయ్, విగ్నేష్, వంశి, పర్వతం అప్పయ్య,ఏసు, మీసాల చిన్న వెంకటయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్‌పాలిటీ:

**రాజ్యాంగ ప్రవేశిక:**

ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఓటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

గణతంత్ర రాజ్యం:
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

చట్టం అమలు తేది:
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

ప్రవేశికలోని ఆదర్శాలు:
స్వేచ్ఛ:
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.
సమానత్వం:
పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.
సౌభ్రాతృత్వం:
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.
జాతీయ ఐక్యత, సమగ్రత:
దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.
సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.
మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాడం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడిపోవడానికి వీల్లేదు. ఐక్యత, సమగ్రతల ప్రధాన లక్ష్యం వేర్పాటు వాదాన్ని ఖండించటం.

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమా ? కాదా?
ప్రవేశిక రాజ్యాంగంలో అంతార్భగమా? కాదా? అనే అంశంపై సుప్రీం కోర్టు వివిధ సందర్భాలలో వేర్వురుగా తీర్పునిచ్చింది.